క్లుప్తంగా

అంజన్న సన్నిధిలో న్యాయమూర్తి పూజలు



పూజలు చేస్తున్న న్యాయమూర్తి పుష్పలత

మల్యాల: శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో సిరిసిల్ల జిల్లా సెషన్స్ జడ్జి పుష్పలత ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాద బాధితులకు నివాళి



ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు, నాయకులు

కథలాపూర్: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో గ్రామస్తులు నివాళి అర్పించారు. యువకులు, నాయకులు బస్టాండ్ నుంచి మహాత్మగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి తమ సంతాపం తెలిపారు.

ప్రధాని, ఎంపీల చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

రాయికల్: మండలంలోని దావన్‌పల్లి గ్రామాన్ని పీఎం టీజీ స్కీమ్ లో ఎంపిక చేయడం పట్ల ఆదివారం గ్రామంలోని బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేంద్ర నిధులతో గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాం నాయక్, బిక్కు నాయక్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రభాకర్

మేడిపల్లి: మంత్రి వివేక్ వెంకటస్వామిని ఉమ్మడి మేడిపల్లి మండల మాల మహానాడు సభ్యులు, మండల మాజీ జెడ్పీటీసీ నెల్లుట్ల ప్రభాకర్ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మాల సామాజిక వర్గానికి మంత్రి పదవి రావడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కంచి శంఖర్, బన్న రాజేందర్, పంగ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కథలాపూర్: దేశంలో ప్రజలకు 11 ఏళ్లు సుపరిపాలన అందించిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కథలాపూర్ మండలం సిరికొండలో బీజేపీ నాయకులు వికసిత్ భారత్ అమృత్‌కాల్ నిర్వహించారు. దీనిలో భాగంగా 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. గ్రామ కూడళ్ల వద్ద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు గ్రహణం

- రూ.1.20 కోట్ల నిధులు మంజూరు
- ప్రారంభం కాని పనులు
- నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం



రాయికల్‌లోని పెద్ద చెరువు వద్ద పార్క్ నిర్మాణం స్థలం

రాయికల్: బల్దియాలో ఇంటి పన్ను వసూళ్లలో 90 శాతం రికవరీ చేయడంతో సీడీఎంఏ నిధుల నుంచి రూ.1.20 కోట్లు నిధులు మున్సిపల్ కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ శ్రీదేవి మంజూరు చేసినప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళ్తే.. రాయికల్ బల్దియాలో 12 వార్డులు ఉండగా 5680 గృహాలున్నాయి. గతేడాది 90 శాతం మున్సిపల్ సిబ్బంది ఇంటి పన్ను వసూలు చేయడంతో వసూలు చేయడంతో మున్సిపల్ అభివృద్ధి కోసం 7వ వార్డులోని పెద్ద చెరువు వద్ద ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం రూ.కోటి, పట్టణంలో ఉన్న డివైడర్లలో మొక్కల పెంపకం కోసం రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయి. రూ.20 లక్షల పనులకు టెండర్ సైతం పూర్తయినప్పటికీ రూ.కోటితో చేపట్టే పార్క్, ఓపెన్ జిమ్ కోసం మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు పంపించకపోవడంతో టెండర్లకు మోక్షం కలగడం లేదు. దీంతో అభివృద్ధి కోసం మంజూరైన నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. గతంలో పెద్ద చెరువు వద్ద పార్క్ నిర్మాణం కోసం సీడీఎంఏ ద్వారా నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ పార్క్ కోసం గ్రేడ్‌వాల్, ఫెన్సింగ్, పార్క్ గేట్ కోసం స్థలాన్ని ఎంపిక చేసి పనులు చేపట్టారు. కాగా, ఇదే స్థలంలో పార్క్ నిర్మాణం చేపట్టాలని ఉత్తర్వులు జారీ అయినప్పటికీ మున్సిపల్ అధికారులు, కొంత మంది నాయకులు మాత్రం ఈ నిధులను మరోచోటుకు మళ్లించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదేమైనా రాయికల్ బల్దియాలో ఓపెన్ జిమ్ ఒక్కటే ఉన్నప్పటికీ మరొకటి ఏర్పాటు చేయాల్సి ఉండగా స్థలం లేకపోవడం, అంతేకాకుండా బల్దియాలో ఎలాంటి పార్క్ నిర్మాణం లేదు. పార్క్ కోసం నిధులు మంజూరైనప్పటికీ టెండర్ ప్రక్రియకు అడ్డుపడటంతో నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రత్యేక చొరవ చూపి పెద్ద చెరువు వద్ద ప్రాచీన ఆలయం, గుడికోట సుందీరకరణగా ఉండే పెద్ద చెరువు ఒకే చోట ఉండటంతో 7వ వార్డులోనే పార్క్ నిర్మాణం చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపిస్తున్నాం



రాయికల్ బల్దియాలోని పార్క్ నిర్మాణం కోసం సీడీఎంఏ నిధుల నుంచి రూ.కోటి నిధులు మంజూరైంది వాస్తవమే. దీని కోసం ప్రతిపాదనలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి టెండర్ నిర్మాణం, పనులు చేపట్టేలా కృషి చేస్తాం. – మనోహర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, రాయికల్

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



ప్రొసీడింగ్ అందిస్తున్న జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరైతే ముందుగా ఇళ్లు కట్టుకుంటారో వారికి రూ. 10,116 బహుమతిగా ఇస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని యామాపూర్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజురుపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, దుదిగాం గంగాధర్, లక్కిడి నర్సవ్వ, క్యాతం తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజన్న, దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదు'

కథలాపూర్: ఫార్ములా ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు ఇస్తే బీఆర్‌ఎస్ నేతలకు మతి భ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. ఆదివారం కథలాపూర్‌లో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ పై ప్రేమ ఉంటే బీఆర్‌ఎస్ నేతలు హైదరాబాద్ వెళ్లి ధైర్యం చెప్పాలని సూచించారు. మాజీ మంత్రి కేటీఆర్ తప్పులు చేయకపోతే ఏసీబీ విచారణకు హాజరై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. అనవసరంగా బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న గోపిడి శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్: ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క పథకం పూర్తిగా ప్రజల్లోకి చేరలేదని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం చేస్తే ఊరుకునేది లేదన్నారు. రాజీవ్ యువవికాసానికి దరఖాస్తు చేసుకున్న యువకులను సిబిల్ లేదని అవమానిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, సీనియర్ నాయకులు కోరుట్ల రాములు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, బీజేపీ బూత్ అధ్యక్షుడు ఇల్లెందుల మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జలపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌నాయకులు ఘనంగా నిర్వహించారు. కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్కా కమలాకర్, ఏఎంసీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు పాల్గొన్నారు.

చల్‌గల్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాము

జగిత్యాలరూరల్: పట్టణంలోని ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ ఎన్నాకుల రాము ఆదివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సృజల స్రవంతి ట్రస్ట్ బాపట్ల సీతారామరాజు, పాల్తెపు భూమేశ్వర్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, వూటూరి శ్రీకాంత్, ఉత్తూరి వాసు, నాగలింగం, సునీత, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం మండల కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం

మల్యాల: మున్నూరుకాపు సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మల్యాల మండలాధ్యక్షుడిగా మరాటి సత్తయ్య, కార్యదర్శిగా వెలగొండ గంగాధర్, ఉప కార్యదర్శిగా దిండు ప్రవీణ్, కోశాధికారిగా మరాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా రౌతు రవి, నులుగొండ సురేశ్, సంయుక్త కార్యదర్శిగా దొనకంటి గంగాధర్, గాండ్ల మల్లేశం, ముదాం మల్లేశం, సలహాదారుడిగా కొల్లూరి గంగాధర్, మీడియా కన్వీనర్‌గా వంగల రమేశ్, ప్రచార కార్యదర్శిగా ముద్దం శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

పాఠశాల అభివృద్ధి దాత కోలుకోవాలని ప్రార్థన



ఫ్లకార్డులతో విద్యార్థులు

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ వ్యాస్తవ్యుడు, న్యాయవాది నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి ఆర్థికంగా చేయూతనందించి విద్యార్థులకు ఎంతో సాయం చేశారు. ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్‌తో పాటు విద్యార్థులు ఆడుకునేందుకు ఆట పరికరాలు..ఇలా పాఠశాల అభివృద్ధికి కృషి చేశాడు. అలాంటి వ్యక్తి ఇటీవల క్యాన్సర్‌కు గురై, ఆ వ్యాధితో పోరాడుతుండగా, ఆయన కోలుకోవాలని పాఠశాల విద్యార్థులు గెట్ వెల్ సూన్ సర్ అంటూ ప్లే కార్డులతో భగవంతుడిని ప్రార్థించారు.

నేడు రాయికల్‌లో ఉచిత్ర నేత్ర వైద్య శిబిరం

రాయికల్: పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు మచ్చ శేఖర్, కార్యదర్శి కడకుంట్ల నరేశ్, కోశాధికారి కట్ల నర్సయ్య ఆదివారం తెలిపారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీజేపీ మండల బాధ్యుల నియామకం

పెగడపల్లి: మండల బీజేపీ కార్యవర్గాన్ని నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆదివారం తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా తోడేటి గట్టయ్య, కొత్తూరి బాబు, షేర్ అంజన్న, ఉపాధ్యక్షులుగా కోట మల్లేశం, వరద రాము, మంద బీమయ్య, సాయిల తిరుపతి, మిట్టపల్లి రాజేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా నునుగొప్పుల జ్యోతి, క్యాస తిరుమల, కడారి జనార్దన్, తిరుపతినాయక్, కోశాధికారిగా గంగాధర శ్రీనివాస్‌ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

చెరువులో నిర్మాణాలు చేపట్టవద్దని నిర్ణయం

కథలాపూర్: మండలంలోని ఇప్పపెల్లి గ్రామ శివారులోని చెరువులో అక్రమంగా నిర్మాణాలు చేపట్టవద్దని గ్రామస్తులు ఆదివారం తీర్మానించారు. చెరువులో నిర్మాణలు చేపడితే భవిష్యత్తులో నీటి నిల్వలు తగ్గే ప్రమాదముందన్నారు. ఇప్పటికే దీనిపై తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చామని, నీటి పారుదలశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు.

అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడిగా రవికుమార్

రాయికల్: మండలంలోని కిష్టంపేట అంబేడ్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షుడిగా మారంపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులుగా తడగొండ లక్ష్మణ్, తడగొండ పోశాలు లను ఆదివారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లక్ష్మణ్ సభ్యులు పాల్గొన్నారు

బురద రోడ్ల ఇక్కట్లు తప్పవా..?



బురదరోడ్డులో వస్తున్న వాహనదారులు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట– కోనాపూర్ గ్రామాల మధ్య రోడ్డు వర్షాలతో బురదమయంగా మారింది. ఈ రోడ్డుపై బైకులు, ఆటోలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, సమస్యను పట్టించుకునే వారు లేరని రెండు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. బురదరోడ్డులో ఆటోలు, బైకులు ఇరుక్కుపోతున్నాయని వాపోతున్నారు. రోడ్డు బురదమయంగా ఉండటంతో అటువైపు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి బురదరోడ్డు కష్టాలు తీర్చాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పెగడపల్లి: మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనం నూతన భవనం నిర్మాణ పనులు నిలిపేశారు. ఈ పనులను అధికారులు స్థానిక అధికార పార్టీ నాయకులకు అప్పగించగా పిల్లర్ల నిర్మాణం కోసం గోతులు తవ్వి పనులు ఆపేశారు. తవ్విన గోతులు ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉండటంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో, పెగడపల్లి, సెల్: 9866685746

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643



ముత్యంపేటలో పోచమ్మ బోనాలు

మల్యాల: మండలంలోని ముత్యంపేటలోని అంబేడ్కర్ నగర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని, డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారికి ఊరేగింపుగా తరలివెళ్లి, మొక్కులు చెల్లించుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోనాలకు హాజరై, బోనమెత్తుకొని, ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, బత్తిని శ్రీనివాస్,ముత్యం శంకర్, మహిళలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మల్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1987–1988లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 38 ఏళ్ల తర్వాత ఆదివారం ముత్యంపేటలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులతో పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వాణిశ్రీ,తిరుపతి,శ్రీనివాస్, గంగాధర్, అనిల్ పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 24 ఏళ్ల తరువాత కలిసిన విద్యార్థులు...ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న సూరజ్ శివశంకర్

జగిత్యాలజోన్: హైద్రాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివే విద్యార్థి రంజిత్ ఆర్థిక స్తోమత అంతంతే ఉండటంతో, ఆయన కోర్సు పూర్తి చేసేందుకు ఆదివారం జగిత్యాలకు చెందిన సామాజిక సేవకుడు సూరజ్ శివశంకర్ రూ 12 వేల ఆర్థికసాయం చేశాడు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం రాయపేట గ్రామానికి చెందిన రంజిత్ ఉస్మానియాలో సీటు సంపాదించి ఫస్ట్ ఇయర్ పూర్తి చేశాడు. కాని, రెండో ఏడాది హాస్టల్ ఫీజు, బుక్స్‌కు ఫీజు కట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న శివశంకర్ ఉస్మానియా కళాశాలకు వెళ్లి ఆర్థికసాయం అందించారు.